


అచ్చంపేట టౌన్: ఓటరుకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఉప్పునుంతలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అమ్రాబాద్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- గువ్వలకు భారీ మెజార్టీ ఖాయం
- ముమ్మరంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- అభివృద్ధిని వివరిస్తూ ముందుకు

# కారు జోరు.. కాంగ్రెస్ బేజారు

అచ్చంపేట టౌన్/ ఉప్పునుంతల/ అమ్రాబాద్, నవంబర్ 11: అచ్చంపేట పట్టణంలోని 10వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. తెలంగాణాలో పదేండ్లలో జరిగిన అభివృద్ధిని తెలుపుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. శనివారం ప్రతి ఇంటికి గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చొరవతో అచ్చంపేట నియోజకవర్గానికి తీసుకొచ్చిన లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా సాగునీటితో రైతుల కష్టాలు తీరాయని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వంలో మహిళల పట్ల చూపిస్తున్న ఆదరణ, మహిళలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు వారి జీవనశైలిని మార్చేసిందన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకంతో మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మహిళలపై ఉన్న ఆప్యాయతలను చాటుకున్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మీ ఓటువేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, బీఆర్ఎస్ నాయకులు భగవంత్ గౌడ్, బాదం రాజశేఖర్, పొలిశెట్టి నరేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు..**

ఉప్పునుంతల మండలంలో కారు స్పీడు జోరందుకుంది. కారు స్పీడును ఏమాత్రం అందుకోలేక కాంగ్రెస్ పార్టీ చతికిల పడింది. శనివారం మండలంలోని పెనిమిళ్ల, వెల్టూర్, పెద్దాపూర్, ఉప్పునుంతల, కొరటికల్, తాడూర్, కంసానిపల్లి, మర్రిపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారంలో జోరు పెంచారు. ప్రభుత్వం తొమ్మిదేండ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. ఇంటింటి ప్రచారానికి వెళ్లిన నాయకులు, కార్యకర్తలకు ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు రవిందర్‌రావ్, భూపాల్‌రావు, గోపాల్‌రెడ్డి, భాస్కర్, ఎల్లయ్యయాదవ్, సుధాకర్, చిన్నజంగయ్య, వెంకటేశ్, గణేశ్, రాజు, పర్వతాలు, లింగస్వామి, రాంప్రసాద్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



లింగాల: అవుసలికుంటలో బీఆర్ఎస్ టీషర్టులు వేసుకుని కార్యకర్తల ఎన్నికల ప్రచారం

***కారు గెలుపు.. అభివృద్ధికి మలుపు***

అమ్రాబాద్, పదర మండలాల్లోని మన్ననూర్, అమ్రాబాద్, పదర, వంకేశ్వరం, చిట్లంకుంట తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికీ వివరిస్తూ కార్తు గుర్తుకు ఓటువేసి, గువ్వల బాలరాజును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరుతున్నారు. కారు గెలుపుతోనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజారాం, శేఖర్, జావీద్, అబ్దుల్లా, సాదిక్, తిరుపతయ్య, శ్రీను, అనిల్, చంద్రయ్య, నాగరాజు, వెంకటయ్య, జాకీర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



బల్మూరు: రామాజిపల్లిలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



వంగూరు: తిప్పారెడ్డిపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

## బీఆర్ఎస్‌ను ఆదరించండి

అచ్చంపేట, నవంబర్ 11: పదేళ్లలో అచ్చంపేటలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని జిల్లా రైతు సమితి అధ్యక్షుడు పోకల మనోహర్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, కౌన్సిలర్లతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అచ్చంపేట మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుపై ఓటువేసి గువ్వల బాలరాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న జిల్లా రైతు సమితి అధ్యక్షుడు మనోహర్, నర్సింహగౌడ్

## ఫిర్యాదులకు అవకాశం

అచ్చంపేట టౌన్, నవంబర్ 11: అచ్చంపేట–82 అసెంబ్లీ నియోజకవర్గంలో అభ్యర్థులకు సంబంధించిన ఏమైనా ఫిర్యాదులు ఉంటే నేరుగా కానీ లేదంటే ఫోన్లో అయినా తెలియజేయవచ్చని కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిన జనరల్ అబ్జర్వర్ సతీశ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన ఫిర్యాదులు, ఉల్లంఘనలు వంటివి జరిగితే స్వీకరించడానికి అచ్చంపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు ప్రభుత్వ పని దినాలలో తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయదలిచిన వారు సెల్ నెంబర్ 89770 61895 కు డయల్ చేయవచ్చని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ టీషర్టులు వేసుకొని..

లింగాల, నవంబర్ 11: మండలంలో శనివారం అంబట్‌పల్లి, లింగాల, అప్పాయిపల్లి, ధారారం, అవుసలికుంట తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తిరుపతయ్య, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతయ్య, సర్పంచులు రవిశంకర్, కోనేటి తిరుపతయ్య, నాయకులు మల్లేశ్, రమేశ్, లక్ష్మీనారాయణ, ఎల్లేశ్, మాధవులుగౌడ్, రాజేశ్, మన్సూర్, అల్లె శ్రీనివాసులు, మంగమ్మ, అలివేలమ్మ పాల్గొన్నారు.

## శివుడికి నాగపడిగె బహూకరణ

లింగాల, నవంబర్ 11: మండలంలోని పద్మన్నపల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రతిష్ఠించిన శివుడికి శనివారం భక్తులు నాగపడిగెను బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ముణావత్ లక్ష్మి రాంచందర్ దంపతులు దాదాపు రూ.20వేలు వెచ్చించి అందించారని తెలిపారు. అలాగే భక్తులకు నేణావత్ చాంది రాజు దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవిసేవ్యనాయక్, ఆలయ కమిటీ సభ్యులు రాములు, వెంకటయ్య, శంకర్, తిరుపతమ్మ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ ఫిర్యాదు

వంగూరు, నవంబర్ 11: కాంగ్రెస్ నేతలు నీచ రాజకీయాలు మానుకోవాలని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. మండలంలోని సర్వారెడ్డిపల్లి, నర్సంపల్లి గ్రామాల్లో ఈనెల 9న రాత్రి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా, కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు అసభ్య పదజాలంతో దూషించారని పేర్కొంటూ బీఆర్ఎస్ మండల నేత పుల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్యయాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఓ పార్టీ అభ్యర్థి ప్రచారం చేస్తుండగా ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు రావడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఓటమి భయంతోనే చిల్లర కుట్రలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సత్యం, శ్రీశైలం, వెంకటేశ్వర్‌రావుతో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.



పోలీస్‌స్టేషనలో ఫిర్యాదు అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు